| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : గిడుగు రాజేశ్వర రావు | | | సంగీతం | : కె. రామాచారి |

# 18. పూలపాప

ప॥ పూలపాపలన్నిటికీ పుట్టినిల్లు – ఈ తోట
పరవశించి పాడుతోంది పరిమళాన ఒక పాట
పాలపిట్ట పికిలిపిట్ట గొంతు కలుపుతున్నది
నేలతల్లి గుండెకు ఇది అద్దంపడుతున్నది ॥ పూలపాప ॥

చ॥1 చివురాకులు ఎర్రన ఎదిగినపుడు పచ్చన
వర్ణభేదమున్నదిలే అన్ని పూవులందున
ఆకైన పువ్వైనా పుట్టేదొక కొమ్మకే
అమ్మలాంటి ఆ కొమ్మకు మానున్నది ఒక్కటే ॥ పూలపాప ॥

చ॥2 ముకుళించిన మొగ్గలే కుసుమించిన వేళకు
శిశిరం ఇక నిలువలేదు వసంతాల హేలకు
మాకైనా మనిషైనా చెప్పేదొక నీతినే
మొక్కవోని స్థైర్యానికి వరియించును విజయమే ॥ పూలపాప ॥